ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 18 సెప్టెంబరు, 2026 | పేజీలు : 08


## కేదారి కుటుంబాన్ని పరామర్శించిన
## మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే నాయిని



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా అదాలత్ సర్కిల్ వద్ద అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారి కోరిక మేరకు పక్కనే ఉన్న లింగాల కేదారి కుటుంబాన్ని పరామర్శించారు.ఇటీవల విద్యుత్ ప్రమాదంలో మృతి చెందిన లింగాల కేదారి దంపతుల కుటుంబ సభ్యులను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పరామర్శించి వారి కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఉద్యమ కాలంలో లింగాల కేదారి అందించిన సేవలను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మంత్రికి వివరించారు. కుటుంబానికి ప్రభుత్వం తరఫున అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కోరారు.స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వపరంగా కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.

# కెసిఆర్ ఫామ్‌హౌస్ భూముల రికార్డుల పరిశీలన

### 325 సర్వేనెంబర్‌లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి.. కాస్తులో గ్రామస్తులు

### కెసిఆర్‌కు నోటీసులు ఇవ్వనున్న అధికారులు ?

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అసెంబ్లీ సాక్షిగా సిఎం రేవంత్‌రెడ్డి మాజీ సిఎం కెసిఆర్ ఫాంహౌస్ నిర్మాణంలో అవకతవకలకు పాల్పడ్డారని.. అక్రమంగా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమించారని ఆరోపించటంతో పాటు..ఫాంహౌజ్ నిర్మాణం, భూముల నిర్మాణంపై సమగ్ర విచారణ జరుపాలని అధికారులను ఆదేశించిన విదితమే..దీంతో సిఎంఆదేశాల మేరకు సంబధిత అధికారులు కెసిఆర్ ఫాం హౌస్ పరిసరాల్లో ఉన్న పట్టాభూమి ఏంత ? ప్రభుత్వ భూమి ఎంత..? భూముల లెక్క తేల్చే పనిలో నిమగ్నమైనారు. గురువారం సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఆర్డీవో చంద్ర కళ, తాహసీల్దార్ సరిత, జిల్లా సర్వే ల్యాండ్ ఎడి సుదర్శన్, సర్వేయర్లు రికార్డులను పూర్తి స్థాయిలో పరిశీలించినట్లు సమాచారం. మర్కుక్ మండలం మాజీ సీఎం కేసీఆర్ ఫాం హౌజ్ ఉన్న ఎర్రవెల్లి, శివార వెంకటాపూర్, యూసుబ్ గాని పల్లి గంగాపూర్, వరదరాజ్ పూర్ గ్రామ శివారు ల్లో ఏ ఏ సర్వే నెంబర్ ల్లో ఎంత భూమి ఉంది..? అందులో మాజీ సీఎం కేసీఆర్ కు ఎంత భూమి ఉంది..? ప్రభుత్వ భూమి ఎంత ఉంది..? రైతుల భూమి ఎంత ఉందో పహాణీ, శేత్వారు ఆధారంగా గుర్తించే పని లో అధికారులు నిమగ్నమయ్యారు. దీనికి తోడు ఆయా గ్రామాల రెవెన్యూ మ్యాప్ లు, సర్వే నంబర్లకు సంబంధించిన టిప్పన్ ల ఆధారంగా ప్రస్తుతం రికార్డుకు ఉన్న భూమి ఎంత..? గతంలో ఉన్న భూమి ఎంత అనే వివరాలపై అధికారులు దుష్టి సారించారు. ఎర్రవల్లి ఫాం హౌస్‌లో సర్వే నెంబర్ 325లో 388 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిర్ధారించారు. వీటిలో అదేగ్రామానికి చెం దిన పేదలు కాస్తులో ఉన్నట్లు గుర్తించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ధరణి ద్వారా జరిగిన పట్టా మార్పులపై అధికారులు ఫోకస్ పెటి క్షుణ్ణంగా పరిశీలించినట్లు సమాచారం.



**మాజీ సిఎం కెసిఆర్ కు నోటీసులు..?**

రెవెన్యూ రికార్డుల పరిశీలన అనంతరం ఎర్రవెల్లిలో ఫాం హౌస్ లో భూ సర్వే నిమిత్తం మాజీ సీఎం కేసీఆర్ కు నోటీసులు జారీ చేసే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారిన కేసీఆర్ ఫాం హౌస్ కు సంబంధించిన భూముల వ్యవహారం ఏ మలుపు తీసుకుందని రాజకీయపరిశీలకులు భావిస్తున్నారు.

**నేడు కాంగ్రెస్ ఎంపిల బృందం రాక!**

ఎర్రవెల్లిలో కెసిఆర్ ఫాంహౌస్ అవకతవకలు తెల్చేందుకు కాంగ్రెస్ ఎంపిల బృందం శుక్రవారం పర్యటించనున్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వంకు చెందిన ఎంపిల బృందం, మంత్రులు ఎర్రవెల్లిలో భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆనంతరం జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేకంఅ సమీక్ష నిర్వహించనున్నట్లు తెలుస్తుంది. ఇందు కోసం అధికారులు సైతం ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం.

## తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని
## 'ప్రజాపాలన'గా చిత్రీకరించడం చరిత్ర ద్రోహం



### సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు కట్టేబోయిన శ్రీనివాస్

**ప్రజాపక్షం/గార్ల:** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవాలు సెప్టెంబర్ 11 నుండి ఈ రోజు వరకు ఘనంగా నర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సెప్టెంబర్ 17న తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా సిపిఐ గార్ల మండల సమితి ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న జాతీయ జెండా ఎగురవేశారు..అనంతరం అమరవీరులకు నివాళ్లు అర్పించారు...ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ పాల్గొని అమరవీరులకు నివాళులు అర్పించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని ప్రజాపాలనగా చిత్రీకరించడం చరిత్రను వక్రీకరించడమేనని, ఇది వేలాది మంది అమరవీరుల త్యాగాలను అవమానించడమేనని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టేబోయిన శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం, దొరల పెత్తనానికి వ్యతిరేకంగా సాగిన మహోన్నత ప్రజా పోరాటమని అన్నారు.నిజాం నిరంకుశ పాలనకు, భూస్వామ్య దోపిడీకి వ్యతిరేకంగా రైతులు, కూలీలు, మహిళలు, పేద ప్రజలు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తుచేశారు. ఆ పోరాటంలో వేలాది మంది అమరులయ్యారని, వారి త్యాగాల ఫలితంగానే తెలంగాణ ప్రజలకు విముక్తి, ప్రజాస్వామ్య హక్కుల కోసం కొత్త మార్గం ఏర్పడిందన్నారు.సాయుధ రైతాంగ పోరాటాన్ని 'ప్రజాపాలన'గా మార్చి చెప్పడం చరిత్ర ద్రోహం కాదా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మేధపెట్ల గిరిప్రసాద్, ధూపాటి జనార్ధన్, భుక్య హరినాయక్, వార్డు నంబర్ సలగం నీలమ్మ, అన్నం శ్రీనివాస్, దార్ల నాగేష్, భూక్య పుల్సింగ్, మాగం లోకేష్, నరసింహ చారి, బాదం రాజేష్, సోమనబోయిన శివ, వెంకటేష్, మాగం రంగయ్య, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) కార్యాలయంలో గురువారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రామ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల దశాబ్దాల నిరంకుశ పాలన నుంచి విముక్తికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలకు సెప్టెంబర్ 17వ తేదీ నిదర్శనమని అన్నారు. సాయుధ పోరాట యోధుల వీరోచిత త్యాగాలు, అమరవీరుల బలిదానాల పునాదులపైనే నేడు తెలంగాణలో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ రాజేశ్వర్‌రావు, జిల్లా లైబ్రరీ ఛైర్మన్ అజీజ్‌ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి కూచన రవళి, జిల్లా ఛైర్మన్లు, పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు, జిల్లా కమిటీ ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, డివిజన్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆర్‌జీపీ ఆర్‌ఎస్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యూఐ ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాపాలనలో ప్రజలు సంతోషం

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/పరకాల:** తెలంగాణలో ప్రజా పాలనను చూసి ప్రజలు సంతోషిస్తున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ విమోచన దినాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదే విధంగా పరకాల పట్టణంలోని అమరధామంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర పోరాట యోధుల స్మరించు కోవటంలో భాగంగా అక్కడ ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రజలు ఆనందంగా ఉన్నారని ఆయన అన్నారు. పరకాల నియోజకవర్గం తాను గతంలో ఎవరు చేయని విధంగా అభివృద్ధి పనులను ముందుకు తీసుకుపోతున్నట్లు ఆయన తెలిపారు. పరకాల పట్టణ ప్రజల మండల ప్రజల అభిప్రాయాల మేరకు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పరకాల మున్సిపాలిటీ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్ తో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన మున్సిపాలిటీ కౌన్సిలర్లు, పరకాల, నడికూడా కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# పిఎం డిడికెవై పథకాన్ని అత్యంత ప్రాధాన్యతతో అమలుచేయాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ:** పీఎం డీడీకేవై పథకం 2025 31 వరకు అమలయ్యే కేంద్ర ప్రభుత్వ అత్యంత ప్రతిష్ఠాత్మక కార్యక్రమమని, సంబంధిత శాఖలు దీనిని అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని సమన్వయంతో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్‌హాల్‌లో కలెక్టర్ పీఎం డీడీకేవై పథకం కింద పోర్టల్‌లో డేటా నమోదుపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ పథకం కింద సంబంధిత శాఖల అధికారులు డేటాతో కూడిన కార్యచరణ ప్రణాళికను ఇప్పటికే సమర్పించిన నేపథ్యంలో ఇకపై డేటా నమోదు, లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ఈ నెల 31వ తేదీ లోపు అన్ని శాఖలు తమ శాఖలకు సంబంధించిన లక్ష్యం, సాధించే ప్రగతి వివరాలతో కూడిన పూర్తి డేటాను సరైన విధంగా నమోదు చేయాలన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు అంబికా సోని, మురళీధర్‌రావు, రాణా ప్రతాప్, చినకోట్యా నాయక్, ప్రతిభ, భాస్కర్, నర్సయ్య, నూరుద్దీన్, కరుణ, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రత –మా ప్రధాన లక్ష్యం



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** నేరాలు, అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపులో అందరూ భాగస్వామ్యం కావాలని తమవంతు బాధ్యతలను నిర్వర్తించాలని, జాగ్రత్తతో మెలగడం వల్ల మహిళల మీద జరిగే నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ సబ్ ఇన్‌స్పెక్టర్ యాదగిరి అన్నారు. హనుమకొండలోని రామప్ప జూనియర్ కాలేజీలో విద్యార్థులతో సైబర్ నేరాలు, మహిళలపై జరిగే అత్యాచారాలు, మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరుతూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ షీ టీం సబ్ ఇన్స్పెక్టర్ యాదగిరి, కానిస్టేబుల్ పూర్ణ మాట్లాడుతూ అమ్మాయిలు ఫేస్ బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్ చాట్, టెలిగ్రామ్ లాంటి సోషల్ మీడియాలో వ్యక్తిగత ఫొటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాల పై,అవగాహన కలిగివుండాలని, ఆకతాయిల పట్ల జాగ్రత్తగా ఉండాలని, గుర్తు తెలియని వారితో తమ సైబర్ నేరాలు జరిగితే టోల్ ఫ్రీ1930 కి ఫిర్యాదు చేయాలని, తమ షీ టీమ్ మొబైల్ నంబర్స్ సీపీ వాట్సాప్ నంబర్ 8712685257, సీఐ వాట్సాప్ నంబర్ 8712685142, ఎస్ఐ వాట్సాప్ నంబర్ 8712685270కు ఫిర్యాదు చేసిన వారి వివరాలను చాలా గోప్యంగా ఉంచి నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిపై చట్టరీత్యా తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో రామప్ప కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు షీ టీమ్ కానిస్టేబుల్ పూర్ణ, ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎలాంటి అవకతవకలకు తావు లేదు



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పూర్తి పారదర్శకతతో అర్హులైన పేదలకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయాలని ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం మీడియా సమావేశంలో చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వం,సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు గూడు కల్పించాలనే దృఢ సంకల్పంతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని అమలు చేస్తోందన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో లబ్దిదారుల ఎంపిక చేపడుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు ఎవరైనా జోక్యం చేసుకోవడం,అక్రమాలకు పాల్పడడం లేదా లబ్దిదారులను ప్రలోభాలకు గురి చేయడం వంటివి చేస్తే పార్టీ పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రతి పేద కుటుంబానికి న్యాయం జరిగేలా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు అన్నారు.

## వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి ప్రపంచ బ్యాంకు సహకారం



**ప్రజాపక్షం/హనుమకొండ :** వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి సంబంధించి ప్రపంచ బ్యాంకు ఆర్థిక సహకారంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి ప్రాజెక్టులపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు పూనం అహ్లువాలియా ఖనిజో, అపూర్వ సెన్సి, నేహా ప్రవాస్ కుమార్ మిశ్రా, వెంకటరావు భయాన సమావేశమయ్యారు. గురువారం హనుమకొండ లోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) కార్యాలయంలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్ పర్సన్ గుండు సుధారాణి, హనుమకొండ,వరంగల్ జిల్లాలో కలెక్టర్లు చాహత్ బాజ్ పాయి, డాక్టర్ సత్య శారద, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ తేజావత్ వెంకన్న, ఇతర అధికారులు వరంగల్ నగర అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపై సమావేశాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో పట్టణ ప్రాంతాల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 300 మిలియన్ అమెరికన్ డాలర్ల రుణ ప్రతిపాదనకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రపంచ బ్యాంకుకు ప్రతిపాదనలు సమర్పించగా, ప్రపంచ బ్యాంకు సూత్రప్రాయంగా రుణానికి ఆమోదం తెలిపిన నేపథ్యంలో జిల్లాలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం పర్యటన నిర్వహించారు. దీనిపై ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల బృందం స్పందిస్తూ వరంగల్ చారిత్రక, వారసత్వ ప్రాధాన్యత కలిగిన నగరంగా ఉన్నందున హెరిటేజ్, పర్యాటక రంగాల అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు. నగరంలో చారిత్రక ప్రాంతాలను పరిరక్షిస్తూ పర్యాటక, మౌలిక వసతులను అభివృద్ధి చేసే విధంగా ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. హెరిటేజ్ ప్రాజెక్టుల పరిధిలో చేపట్టనున్న పనులు, వాటిలో చేర్చాల్సిన వివిధ అంశాలపై కూడా ప్రపంచ బ్యాంకు బృందం ప్రతినిధులు అధికారులకు పలు సూచనలు చేశారు.

## కాంగ్రెస్ సంస్థాగత బలోపేతానికి కీలక సూచనలు

**ప్రజాపక్షం/వరంగల్‌టౌన్:** కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతానికి సంబంధించి సీనియర్ విలేకరి, సుదీర్ఘకాల కాంగ్రెస్ సభ్యుడు మహ్మద్ ఫజల్ ఉర్ రెహమాన్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి పలు సూచనలు చేశారు.ఈ మేరకు ఆయన రాహుల్ గాంధీకి ఒక లేఖ ద్వారా రాశారు.దశాబ్దాలుగా పార్టీకి సేవలందించిన సీనియర్ నాయకులు, కార్యకర్తలను తిరిగి పార్టీకి దగ్గర చేయాలని, వారి అనుభవాన్ని యువతరానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. కొత్తగా పార్టీలో చేరిన వారికి వెంటనే కీలక పదవులు ఇవ్వకుండా, వారి పార్టీ సేవ, నిబద్ధత, పనితీరు, ప్రజలతో సంబంధాలను పరిగణనలోకి తీసుకోవాలని కోరారు.పార్టీలో వర్గపోరును నియంత్రించి సంస్థాగత క్రమశిక్షణ, సామూహిక నిర్ణయాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఒకే కుటుంబంలో రాజకీయ అవకాశాలు కేంద్రీకృతం కాకుండా “ఒక కుటుంబం–ఒక వ్యక్తి” విధానాన్ని పరిశీలించాలని సూచించారు. ప్రజాసేవకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ సంస్థను మరింత బలోపేతం చేయవచ్చని మహ్మద్ ఫజల్ ఉర్ రెహమాన్ పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా పరామర్శ



**ప్రజాపక్షం/తరిగొప్పుల:** ప్రజాపక్షం రిపోర్టర్ పింగిలి వేణుగోపాల్ రెడ్డి అమ్మ ఇటీవల మృతిచెందగా కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గురువారం నాడు పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని తెలిపారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి, అధికార ప్రతినిధి చిలువేరు లింగం, మాజీ జెడ్పీటీసీ ముద్దసాని పద్మజా వెంకట్ రెడ్డి, జిల్లా నాయకులు ఏడెల్లి శ్రీనివాస్ రెడ్డి, మల్యాల సుధీర్, ఖాతా టోని, చింతల జైపాల్ ఉన్నారు.

## పెంటి వాడ వినాయకుని వద్ద మహా అన్నదానం

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పెంటివాడలో ఏర్పాటు చేసిన ఏకదంత వినాయకుని వద్ద గురువారం మహాదేవపూర్ మండల కాంగ్రెస్ కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త గందెసిరి సత్యనారాయణ,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొండ్ర మనీష్,సభ్యులు రోహిత్, అభి, స్థానిక యువత తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 చరిత్రను ప్రజలు గుర్తించుకోవాలి: ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/జనగామ:** సెప్టెంబర్ 17 చరిత్రను ప్రజలు గుర్తుంచుకోవాలని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా గురువారం బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో జనగామ ప్రాంతం కీలకపాత్ర పోషించిందని, బైరాన్పల్లి అమర వీరుల త్యాగాలను మరువరాదన్నారు. సాగునీరు, విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజలతో కలిసి పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గిరిజనుల సంక్షేమం కోసం నిరంతరం పోరాడతానన్నారు. తనపై వచ్చిన భూదాన్ భూమి ఆరోపణలు అవాస్తవమని, 2008లోనే ఎన్‌ఓసీ వచ్చిందని, 2014లో ఎకరం 10 గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలపై బీఆర్‌ఎస్ శ్రేణులు నిరంతరం పోరాడాలని సూచించారు.

## గణేష్ మండపంలో పూజ చేసిన డిసిపి

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** జనగామ జిల్లా కేంద్రంలోని గుండ్ల గడ్డ కాలనీలో ఏర్పాటుచేసిన గణేష్ మండపం వద్ద జిల్లా డీసీపీ రాజమహేంద్ర నాయక్ (ఐపీఎస్) పూజలో పాల్గొన్నారు. అనంతరం గణేష్ మండపాన్ని పూర్తిగా పరిశీలించి తనిఖీలు చేశారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మండపం పై కప్పు పటిష్టంగా ఉందో పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గణేష్ కమిటీ సభ్యులు ఎప్పుడు మండపం వద్ద అందుబాటులో ఉండాలని, ఏదైనా అవాంఛనీయ సంఘటన చోటు చేసుకుంటే వెంటనే 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాలని పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు.

## ప్రతి లబ్దిదారునికి ఆర్థిక చేయూత అందించడమే సంస్థ లక్ష్యం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించి ప్రతి లబ్దిదారునికి ఆర్థిక చేయూతనందించిస్తూ ప్రోత్సహించడానికి బ్యాలా ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ కృషి చేస్తుందని మంచి మార్గంలో డబ్బు సంపాదించే ఏకైక మార్గం మా సంస్థ అని సంస్థ సీఎండీ తెప్పలి సైదులు అన్నారు. మండల కేంద్రంలోని మాంగళ్య గార్డెన్‌లో బ్యాలా ట్రేడర్స్ ప్రైవేట్ లిమిటెడ్ బిజినెస్ డెవలప్‌మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడుతూ ప్రజలకు ఆరు రకాల వస్తువులను అందిస్తున్నామన్నారు. ఆరు రకాల వస్తువుల్లో ప్రతి వస్తువు ప్రతి కుటుంబంలో అవసరం ఉంటుందన్నారు. ప్రతి వస్తువులోను లబ్దిదారులకు లబ్ది చేకూర్చేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కస్టమర్లు, ఏజెంట్లు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## దళిత ద్రోహి హమారా ప్రసాద్ క్షమాపణ చెప్పాలి

**ప్రజాపక్షం/టేకుమట్ల:** దళిత ద్రోహి హమారా ప్రసాద్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత ప్రజా సంఘాల నాయకులు ఎలుకటి రాజయ్య, మారెపెల్లి మల్లేష్‌లు మాట్లాడుతూ హమారా ప్రసాద్ అనే దళిత ద్రోహి బిజెపి మతోన్మాద శక్తులతో చేతులు కలిపి రాజ్యాంగ నిర్మాణ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా కల్పిత నాయకుడు అని రచనలు చేయడం దళిత జాతిని అవమానించడమే అని అన్నారు. ఇకనైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్న హమారా ప్రసాద్ లాంటి వ్యక్తులను గుర్తించి వారిపై దేశ ద్రోహం కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసారపు భాస్కర్, మారపెల్లి రాజకొమురయ్య, అంబాల రమేష్, బొజ్జపెల్లి ప్రభాకర్, మచ్చ రాజయ్య, అంబాల అశ్వత్థామ, మారపెల్లి కొమురయ్య, ఆకుదారి మధునయ్య, జీడీ సదయ్య, బూడిది కొమురయ్య, పాల్గొన్నారు.

# లక్ష్మణ్ నాయక్ పై జరిగిన దాడిని ఖండించిన కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/ధర్మసాగర్/వేలేరు :** హనుమకొండ జిల్లా వేలేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మురావత్ లక్ష్మణ్ నాయక్ పై జరిగిన దాడిని మాజీఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్‌పూర్ ఎంఎల్ఏ కడియం శ్రీహరి తీవ్రంగా ఖండించారు.ప్రజాస్వామ్యంలో హింసాత్మక రాజకీయాలకు తావులేదని ఇలాంటి అరాచక చర్యలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు.ఈసందర్భంగా ఎంఎల్ఏ కడియం శ్రీహరి లక్ష్మణ్ నాయక్‌పై జరిగిన దాడి విషయం తెలిసిన వెంటనే నేరుగా స్పందించి పోలీస్ ఉన్నత అధికారులతో ఫోన్ మాట్లాడారు.దాడికి పాల్పడిన నిందితులను.వారి వెనుక ఉన్న సూత్రధారులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.దాడిలో గాయపడి వరంగల్ ఎంజిఎలో చికిత్స పొందుతున్న లక్ష్మణ్ నాయక్ ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి ఎంజిఎం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు నేరుగా ఫోన్ చేసి అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.అనంతరం లక్ష్మణ్ నాయక్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులతో ఫోన్‌లో మాట్లాడి పరామర్శించి ధైర్యంగా ఉండాలని పార్టీ పరంగా వ్యక్తిగతంగా పూర్తిగ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.దాడికి పాల్పడిన ఏఒక్కరినీ విడిచిపెట్టే ప్రసక్తేలేదని భరోస ఇచ్చారు.

## ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వేలేరు:** మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో దేశప్రధాని నరేంద్రమోది జన్మదిన వేడుకలు,తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలను బిజెపి మండలఅధ్యక్షుడు కాట్రేవుల రాజుయాదవ్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ విమోచన ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన అమర వీరులకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బిజెపి శ్రేణులు కాట్రేవుల రాజుయాదవ్, సీత దుర్గాప్రసాద్, కీర్తి సురేష్, సీత సంపత్, శివాజీ, కనుకాచారి, హనుమాన్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, తిరుపతి మండల రాజు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి ఇనుముల నర్సయ్య మృతి కాంగ్రెస్‌కు తీరనిలోటు

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవరుప్పుల మండల మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనుముల నర్సయ్య గురువారం మృతిచెందగా నర్సయ్య స్వగృహానికి వెళ్లిన దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు దావెర అనిల్ కుమార్ నర్సయ్య పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ధర్మారెడ్డి, సురేష్ బాబు, నాగరాజు, బిక్షపతి, సుధాకర్ రెడ్డి, రాజేందర్, రాజయ్య, అంజయ్య, రమణచారి, శ్రీను, ప్రకాష్, సురేష్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి అధికారంలోకి రాగానే విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తాం

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** బీజేపి తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని ఆ పార్టీ జాఫర్‌గడ్ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నాగేష్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బీజేపి ఆద్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్, బత్తిన మొగిలయ్య గౌడ్ చిత్రపటాలకు నివాళులు అర్పించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాగేష్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ ప్రజలు స్వేచ్ఛ, సమానత్వం పొందిన రోజని పేర్కొన్నారు. అనంతరం పీఎం మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని అరటిపండ్లు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సింగారపు రమేష్, నాయకులు రవి, సంతోష్ రెడ్డి, యాదగిరి, గిరగొని యాదగిరి, యాకస్వామి, అశోక్, పాల్గొన్నారు.

## ప్రజల పోరాట పటిమకు సజీవ సాక్ష్యమే ప్రజా పాలన



**ప్రజాపక్షం/ హనుమకొండ :** సెప్టెంబర్ 17 అనేది కేవలం ఒక తేదీ మాత్రమే కాదు ఇది మన ప్రాంత స్వేచ్ఛా స్వాతంత్ర్యాల చరిత్రలో ఒక సువర్ణాక్షరమని టీజీఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం హన్మకొండ నక్కలగుట్ట విద్యుత్ భవన్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలనా దినోత్సవ వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలాపించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పూలతో నివాళులు అర్పించారు. ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, పోరాట పటిమకు సజీవ సాక్ష్యం ప్రజా పాలన దినోత్సవం అని పేర్కొన్నారు. నిజాం పరిపాలనలో, ఫ్యూడల్ వ్యవస్థల అణచివేతలో రజాకార్ల అరాచకాల మధ్య నలిగిపోయిన తెలంగాణ సమాజం తలవంచకుండా నిలబడిందన్నారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నాగాపూర్ లో ఎక్కువగా మహాసభలు నిర్వహించేదని, మన తెలంగాణ ప్రాంత ప్రజలు ఆ సభలకు ఎక్కువగా హాజరు కావడం వలన మనలో జాతీయత భావం పెంపొందిందని అన్నారు. అలాగే కమ్యూనిస్టులు పల్లె పల్లెనా తిరుగుతు జాతీయ భావాన్ని జానపద గాధల ద్వారా ప్రజల్లో నింపి చైతన్య పర్చారని చెప్పారు.తెలంగాణలో రజాకార్లు, నిజం పాలనా వలన పేదరికం బాగా ఉండేదని, అక్షరాస్యత చాలా తక్కువ ఉండేదని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. తిరుపతి రెడ్డి, టి . మధుసూదన్,సి. ప్రభాకర్, సీవీవో బోనాల కిషన్, సిఈలు కె .తిరుమల్ రావు, అశోక్, కంపెనీ సెక్రటరీ కె.వెంకటేశం, జాయింట్ సెక్రటరీలు రమేష్, కృష్ణ , జియంలు తదితరులు పాల్గొన్నారు.

## న్యుమోనియాతో బాధపడుతున్న మహిళను కాపాడిన యశోద వైద్యులు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** న్యుమోనియాతో వ్యాధితో బాధపడుతున్న మహిళకు హెచ్‌ఈఎన్ సి శ్వాస సహాయంతో యశోదా వైద్యులు విజయవంతమైన చికిత్స అందించడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ వినయ్ కుమార్ మాట్లాడుతూ న్యుమోనియా ఉన్నవాళ్లు ఆయాసం పెరుగుతుంటే సాధారణ ఇన్ఫెక్షన్ గా భావించి నిర్లక్ష్యం చేయకూడదని, తీవ్రమైన న్యుమోనియా రెండు ఊపిరితిత్తులను ప్రభావితం చేసి రక్తంలోకి ఆక్సిజన్ చేరే ప్రక్రియను తీవ్రంగా దెబ్బతీసి, ప్రాణాపాయమైన అక్యూట్ రెస్పిరేటరీ డిస్ట్రెస్ సిండ్రోమ్ , శ్వాస వైఫల్యానికి దారితీయవచ్చని తెలిపారు. ఇలాంటి అత్యంత క్లిష్టమైన పరిస్థితిలో మధ్య వయస్సు మహిళ మలక్ పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా చికిత్స అందించారని తెలిపారు. వారం రోజులుగా విడతలవారీగా జ్వరం, తలనొప్పి, రెండు రోజులుగా గ్రేడ్ 3 ఆయాసం, ఒకరోజుగా నడుము పక్కభాగంలో నొప్పితో ఆమె ఆసుపత్రికి వచ్చారని, పరీక్షల్లో రెండు ఊపిరితిత్తుల్లో తీవ్రమైన కమ్యూనిటీ అక్వైర్డ్ న్యుమోనియా, రేషియో 115తో తీవ్రమైన అక్యూట్ రెస్పిరేటరీ, టైప్I రెస్పిరేటరీ ఫెయిల్యూర్ ఉన్నట్లుగుర్తించారని, అయితే రెండు ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్లు సూచించే ప్రాంతాలు, కనిపించాయని,రోగిలో తీవ్రమైన రక్తహీనత కూడా ఉండగా, హిమోగ్లోబిన్ 7.5 వరకు తగ్గినట్లు నమోదైందన్నారు. హై ఎన్ఎస్సితో శ్వాస సహాయం లేక తీవ్రమైన శ్వాస వైఫల్యం నేపథ్యంలో రోగిని ఏఎంసీకి తరలించి 60 శాతం ఆక్సిజన్ తో హైఫ్లోనాసల్ కన్నిలా శ్వాస సహాయం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్స్ వాసు కిరణ్ రెడ్డి, ప్రశాంత్,గంగయ్య పాల్గొన్నారు.

## జివి.సుబ్బారెడ్డిని కలిసిన నిమ్మల శ్రీనివాస్




**ప్రజాపక్షం/హసన్ పర్తి :** అనంతసాగర్‌లోని ఎస్ఆర్ యూనివర్సిటీలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో కోరమాండల్ ఫర్టిలైజర్స్ వైస్ ప్రెసిడెంట్, 40 పైబడి సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన జి.వి. సుబ్బారెడ్డిని సామాజికవేత్త నిమ్మల శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అగ్రికల్చర్ విద్యార్థులను ఉద్దేశించి జి.వి. సుబ్బారెడ్డి చేసిన ప్రసంగం ఆకట్టుకుంది. వివిధ వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక వ్యవసాయ విధానాల గురించి వివరిస్తూ, భవిష్యత్తులో భారతదేశ ఆహార అవసరాలను తీర్చేలా విద్యార్థులు వ్యవసాయ రంగంలో నూతన పోకడలు, ఆధునిక పద్ధతులతో ముందుకు సాగాలని ఆయన సూచించారు.వ్యవసాయ రంగంపై ఆయనకున్న అపారమైన అనుభవాలు స్ఫూర్తిదాయకంగా ఉన్నాయని నిమ్మల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్ఆర్ యూనివర్సిటీ ఫౌండర్ వరదారెడ్డి సమక్షంలో జి.వి. సుబ్బారెడ్డిని కలిసి వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలు నేటి యువతకు తనలాంటి సామాజికవేత్తలకు ఆదర్శప్రాయం అని అభినందనలు తెలిపారు.

## జాతీయ జెండా ఎగరవేసిన అధికారులు



**ప్రజాపక్షం/కమలాపూర్:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు జరుపుకున్నారు. కమలాపూర్ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేష్, మండల అభివృద్ధి కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి గుండె బాబు, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఆవరణలో మార్కెట్ కమిటి చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, ప్రభుత్వ ఆసుప్రతిలో వైద్యాధికారులు, కమలాపూర్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల ఎదుట సంబంధించిన అధికారులలు జెండా ఎగరవేసి వేడుకలు జరుపుకున్నారు.

## సర్పంచ్‌ల జెఎసి జిల్లా అధ్యక్షుడిగా సనత్ పటేల్

**ప్రజాపక్షం/పరకాల :** తెలంగాణ సర్పంచుల ఫోరం జాయింట్ యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా సనత్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకులు వి. శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం హైదరాబాదులో జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సర్పంచుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడిగా పరకాల మండలం అలియాబాద్ సర్పంచ్ సనత్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.హైదరాబాదులో సర్పంచుల సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచుల సమస్యలు పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి ప్రయత్నం చేయడం లేదని అన్నారు. ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా సర్పంచుల పోరం జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడిగా సనత్ కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**ప్రజాపక్షం/వేలేరు:**మండల కేంద్రంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు,ప్రజాప్రతినిధులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజాపాలన ప్రాధాన్యతను వివరించారు. కార్యక్రమంలో కోమి, ఎంపిడిఓ కిషన్ నాయక్, ఎస్సై సురేష్ అధికారులు ప్రజా ప్రథినిధులు పాల్గొన్నారు.

## విద్యుదాతంతో ప్రైవేట్ హెల్పర్ మృతి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని రామచంద్రాపూర్ గ్రామంలో గురువారం ప్రమాదవశాత్తు ఓ ప్రైవేట్ హెల్పర్ విద్యుద్ఘాతానికి గురై మృతిచెందారు. స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నాచగోని ప్రబాకర్‌కు ముగ్గురు సంతానం. అందులో ఇద్దరు అమ్మాయిలు కాగా ఒక కుమారుడు అజజ్ కుమార్ (27) గ్రామంలో ప్రైవేట్ హెల్పర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. దీనిలో భాగంగానే గురువారం గ్రామానికి చెందిన పెరుమాండ్ల సిద్దయ్య వ్యవసాయ బావి వద్ద మోటార్ నడవడం లేదని చెప్పడంతో అతని బావి వద్దకు రమేష్ అనే వ్యక్తితో కలిసి వెళ్లాడు. అక్కడ వైర్ సరిచేస్తున్న క్రమంలో కరెంట్ షాక్ తగిలింది. దీంతో అజయ్‌కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుని తండ్రి ప్రభాకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు. ఆయన మృతిపట్ల బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు.

## ప్రజాపాలనతో బడుగు బలహీ వర్గాల అభ్యున్నతి

**ప్రజాపక్షం/కాటారం:** ప్రజాపలనతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి అని మార్కెట్ కమిటీ చైర్మెన్‌పంతకాని తిరుమల సమ్మయ్య అన్నారు.గురువారం మండలకేంద్రంలోని ఏఎంసి కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మెన్ పంతకాని తిరుమల జాతీయ జెండా ఆవిశ్కరించారు.అనంతరం స్వీట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మెన్‌బ్రహ్మ రెడ్డి,డైరెక్టర్లు పిల్లమరి రమేష్,తిరుపతి రావు,సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమే

## బిజెపి చరిత్రను వక్రీకరిస్తుంది




**ప్రజాపక్షం/ వరంగల్ :** వీర తెలంగాణ పోరాట వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని, బిజెపి చరిత్రను వక్రీకరిస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జి నాగయ్య ఆరోపించారు. వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గురువారం ఉరుసుగుట్ట సిపిఎం పార్టీ జిల్లా కార్యాలయం రామ సురేందర్ భవన్‌లో జిల్లా నాయకులు నలి గంటి రత్నమాల అధ్యక్షతన సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1946 నుండి 51 వరకు ఐదు సంవత్సరాల పాటుగా వీర తెలంగాణ సాయుధ పోరాటం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఎర్ర జెండా నాయకత్వాన నడిచిందన్నారు. ఆ రకంగా దొడ్డి కొమరయ్య అమరుడు అయ్యాడని, చిట్యాల ఐలమ్మ తన పంటను కాపాడుకోవడం కోసం కమ్యూనిస్టుల అండతో విసునూరు దేశముకు గుండాలకు వ్యతిరేకంగా తిరగబడి పంటను రక్షించుకుందని తెలిపారు. ఈ పోరాటంలో 4000 మంది ప్రాణాలు బలిదానం చేశారని 10 లక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని మూడువేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యం స్థాపించబడిందని అన్నారు. ఈ సభలో జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగయ్య, జిల్లా కమిటీ నాయకులు ఈసంపల్లి బాబు, కోరబోయిన కుమారస్వామి, శ్రీధర్, బోళ్ల సాంబయ్య, ఆరూరి కుమార్, వల దాసు దుర్గయ్య, యారా ప్రశాంత్ నాయకులు కవిత శ్రీను, యాదగిరి, కవిత శివ రవీందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సురేందర్‌రెడ్డిని కలిసిన మహేష్‌కుమార్ గౌడ్



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** పిసిసి అధ్యక్షుడిగా మహేష్‌కుమార్ గౌడ్ రెండేళ్ల పదవీ కాలాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా వరంగల్ పార్లమెంట్ మాజీ సభ్యుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు రామసహాయం సురేందర్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మహేష్‌కుమార్ గౌడ్ సురేందర్ రెడ్డి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం సురేందర్ రెడ్డి, మహేష్‌కుమార్ గౌడ్‌ను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎంఎల్‌సి బస్వ రాజు సారయ్య పాల్గొన్నారు.

## కోర్టు రక్షణ ఉన్నా పట్టపగలే దౌర్జన్యం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** కోర్టు ఆర్డర్స్ ఉన్నా పట్టపగలే దౌర్జన్యంగా తమ భూమిని కబ్జా చేశారని కమలాపూర్ మండలం అంబాల గ్రామానికి చెందిన 86 ఏళ్ల వృద్ధుడు సందసాని లక్ష్మీ నారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ లక్ష్మీ నారాయణ తెలిపిన వివరాల ప్రకారం సర్వే నెంబర్ 789/ఈ, 789/డి లో మొత్తం 2.10 ఎకరాల భూమిని అంబాల గ్రామానికె చెందిన శ్రీరాముల లింగమూర్తి, బోళ్ల సందీప్ అని ఇద్దరు దౌర్జన్యంగా ఆక్రమించుకుంటున్నారని అన్నారు. బోళ్ల సందీపు పై గతంలో దొంగ పాస్ పుస్తకాలు తయారు చేసిన కేసు ఉందని, అదేవిధంగా 2019లో దొంగ సర్వే రిపోర్టు సృష్టించి కోర్టులో కేసు వేస్తే కేసును జడ్జి కొట్టేసారని అన్నారు. 2021లో మళ్లీ తన భూమిలోకి వచ్చి పంట నష్టం చేసి కాలబెట్టిన దానిపై కమలాపూర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఐదు సంవత్సరాలు దాటిన కోర్టులో పోలీసులు చార్జ్ షీట్ వేయలేదని తెలిపారు.తన భూమిలోకి అక్రమంగా ప్రవేశించి తనను ఇంత ఇబ్బందులకు గురి చేస్తూ తీవ్ర మానసిక వేదనకు గురి చేస్తున్న వ్యక్తులపై జిల్లా కలెక్టర్, వరంగల్ పోలీస్ కమిషనర్ చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరారు.

## ముగిసిన ఎస్‌జిఎఫ్ మండలస్థాయి క్రీడలు

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రం లోని జడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో రెండు రోజులుగా నిర్వహించిన ఎస్‌జిఎఫ్ అండర్ 14,17 మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిశాయి.ఈక్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్,మండలవిద్యాశాఖఅధికారి మొగిళిచెర్ల చంద్రమౌళి,ఉపాధ్యాయులు,పిఇటీలు,విద్యార్థినీ,విధ్యార్థులు పాల్గొన్నారు.

## మాజీ సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం





**ప్రజాపక్షం/ నర్సంపేట :** గిరిజనుల ఎన్నో సంవత్సరాల ఆరాటం, పోరాటం, ఆత్మ గౌరవం తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలు గా ఏర్పాటు చేయడం, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన వెంటనే తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి స్వయం ప్రతిపత్తిని కల్పించారని గుంటూరు పల్లి గ్రామ సర్పంచ్ బానోతు కవిత కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి మోటూరి రవి,గడ్డం కొమురయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పత్రి కుమారస్వామి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంగెం శ్రీకాంత్, బానోతు యాకమ్మ తదితరులు పాల్గొన్నారు. ఉన్నారు.

**ఖానాపురంలో**

**ప్రజాపక్షం/ఖానాపురం:** మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ హయాంలో గిరిజన అభ్యున్నతి, హక్కులు, ఆత్మగౌరవం కోసం తీసుకున్న నిర్ణయాలను గుర్తు చేసుకుంటూ నాజీతండాలో ఆయన చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. సర్పంచ్ బాధావత్ జ్యోతి బాలకిషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడం, మిషన్ భగీరథ ద్వారా తాగునీరు, 24గంటల విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మూడు దంజ్యానాయక్, మండల యువజన అధ్యక్షుడు బానోత్ కిషన్, బానోత్ శ్రీనివాస్, మహిళా నాయకురాలు మూడు స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17...విమోచనమా? విలీనమా?

### నిజాం పాలనకు తెరపడిన రోజుపై రాజకీయ పోరు

### చరిత్రను గుర్తు చేసుకునే రోజా..రాజకీయ అస్త్రమా?

**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణలో సెప్టెంబర్ 17 వచ్చిందంటే మరోసారి విమోచన దినోత్సవం చర్చ తెరపైడి వస్తుంది, కొన్ని రాజకీయ పార్టీలు ఈ రోజును అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తుండగా, మరి కొన్ని పార్టీలు జాతీ సమైక్యత దినోత్సవంగా లేదా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన రోజుగా గుర్తిస్తున్నాయి. దీనితో సెప్టెంబర్ 17 చారిత్రక ప్రాధాన్యంతో పాటు రాజకీయ ప్రాధాన్యాన్ని కూడా సంతరించకుంది. 1947 ఆగస్టు 15న భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చినప్పటికి హైదరాబాద్ సంస్థానం మాత్రం వెంటనే భారత యూనియన్‌లో చేరలేదు. నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ స్వతంత్రంగా కొనసాగేందుకు ప్రయత్నించారు. రైతాంగా పోరాటాలు సాగాయి. రజాకార్ల కార్యకలాపాలు పరిస్థితులను మరింత ఉద్రిక్తంగా మార్చాయి. ఈ పరిణామాల నేపథ్యలో కేంద్ర ప్రభుత్వం 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో పేరుతో సైనిక చర్య చేపట్టింది. కొన్ని రోజుల అనంతరం సెప్టెంబర్ 17న నిజాం లొంగుబాటు ప్రకటించడంతో హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో చేరే ప్రక్రియ కీలక మలుపు తిరిగింది. అయితే విమోచనం సైనిక చర్య వంటి అంశాలను ఏ కోణంలో చూడాలన్నది కూడా చర్చనీయాంశంగా మారింది. మొత్తానికి సెప్టెంబర్ 17 చరిత్రలో ఒక కీలక ఘట్టం, దానికి ఏ పేరు పెట్టాలి ఏ విధంగా అధికారికంగా నిర్వహించాలన్నది మాత్రం చరిత్ర కన్న రాజకీయ భిన్నాభిప్రాయాల అంశంగా మారింది.

## బస్సు పునరుద్ధరించాలని వినతి



**ప్రజాపక్షం/నెక్కొండ:** మహబూబాబాద్ ఆర్‌టిసి డిపో నుండి నెక్కొండ మీదుగా హైదరాబాద్‌కు నిత్యం రాకపోకలు సాగించిన బస్సు సర్వీసును ఇటీవల రోడ్డు రద్దు చేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు పదేళ్లుగా మానుకోట నుండి పెద్దకోర్పోలు, ఇంటికన్నె, వెంకటగిరి, కేసముద్రం, గుండ్రపల్లి, మడిపల్లి, కస్నా తండా, వెంకట్ తండా, రేకుల తండా, నక్కలగుట్ట తండా, తదితర గ్రామాల మీదుగా నెక్కొండకు వచ్చి హైదరాబాద్‌కు వెళ్లే ఈ సర్వీసును పునరుద్ధరించాలని కోరుతూ ప్రజా ప్రతినిధులు ఆర్‌టిసి అధికారులను ఆశ్రయించారు. ఈ మేరకు నెక్కొండకు చెందిన మాజీ ఎంపిటిసి, బిజెపి జిల్లా నాయకుడు అంబాల రాంగోపాల్ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, ప్రయాణికులు కలిసి మహబూబాబాద్ ఆర్‌టిసి డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. మరోసారి రూట్‌మ్యాప్‌ను పరిశీలించి వారంలోగా బస్సు సర్వీసును పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. దీనితో ఆయా గ్రామాల ప్రజలు, ప్రయాణికుల్లో ఆశాభావం వ్యక్తమవుతోంది. అధికారులు ఇచ్చిన హామీ మేరకు సర్వీసును త్వరగా పునరుద్ధరించి, ఈ ప్రాంత ప్రజల రవాణా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.

## కోర్టు ప్రారంభానికి త్వరగా ఏర్పాట్లు పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/మరిపెడ:** మరిపెడలో ఈ నెల 19న ప్రారంభంకానున్న జూనియర్ సివిల్ కోర్టు పనులను త్వరగా పూర్తి చేయలనీ ప్రభుత్వవిప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ అధికారులను ఆదేశించారు.గురువారం ఆయన నూతనంగా ఏర్పాటు చేయనున్నా కోర్టు ప్రాంగణం సందర్శించి,కోర్టు పరిసరాలను పరిశీలించారు.కోర్టు కార్యకాలపాలు సాజవుగా కోనాసాగేందుకు అవసరం అయిన అన్ని సౌకర్యలు,ఎర్పాట్లు త్వరగా పూర్తి చేయలనీ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా నాయకులు యుగేందర్ రెడ్డి,మండల అధ్యక్షులు గుగులోతు రవినాయక్,చైర్‌పర్సన్ విసారపు ప్రగతిశ్రీ పాల్‌రెడ్డి,వైస్ చైర్మన్ కాలం సునిత రవిందర్ రెడ్డి,యువనాయకులు అభినవ్‌రెడ్డి, పాల్గోన్నారు.

## ఘనంగా ప్రజాపాలన దినోత్సవం









**ప్రజాపక్షం/ఖానాపురం:** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని ఖానాపురం మండలంలో గురువారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని తహసీల్దారు, ఎంపిడిఓ, గ్రామ పంచాయతీ, పిఏసిఎస్ కార్యాలయాల్లో జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని అధికారులు, సిబ్బంది గుర్తు చేసుకున్నారు. నిజాం రాచరిక పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్య పాలనకు బాటలు పడిన నాటి పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**నర్సంపేటలో**

**ప్రజాపక్షం/ నర్సంపేట:** తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి క్యాంపు కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్, వైస్ చైర్మన్ గంధం నరేందర్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు పంబీ వంశీ, అన్ని వార్డుల కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**ఖిలా వరంగల్‌లో**

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గురువారం జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ చారిత్రక సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మేకల చిన్నబాబు, మచ్చ అరుణ, లలిత,దౌడు నాగరాజు, గూడ నవీన్, మార్గం కిరణ్‌తో పాటు గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో**

ప్రజాపక్షం / నల్లబెల్లి : తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురస్కారించుకోని వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు . సర్ధార్ వల్లాభాయ్‌పటేల్ ధృడ సంకల్పం ,భారత సైనికుల ధైర్యసాహసలు తెలంగాణ అమరవీరుల పోరాటాల ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారత యూనియాన్‌లో విలినీమైందన్నారు .సెప్టెంబర్17 తెలంగాణ చరిత్రలో ప్రత్యేకమైన రోజు అని ప్రజల గౌరవం ,హక్కులు సంక్షేమాన్ని కాపాడుతు ప్రజల భాగస్వామ్యంతో పారదర్శకంగా సమానత్వంతో కూడిన ప్రజాపాలన కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు . ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరుక్టర్లు చార్ల శివారెడ్డి ,జిల్లా మునింధర్ ,నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ పార్టీ వర్కింగ్ కమిటి ప్రెసిడెంట్ సిద్ధూరి తిరుపతిరావు ,గోవిందాపూరం కాంగ్రేస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎండి మొమినోద్ధిన్ ,కాంగ్రేస్ సోషల్‌మీడియా ఇంచార్జీ గద్దల సురేష్ ,కాంగ్రేస్ మండల పార్టీ నాయకులు దుంపాల ఇంద్రారెడ్డి ,వేముల సంపత్‌రెడ్డి తదితరులు పాల్గోన్నారు

**నెక్కొండలో**



**ప్రజాపక్షం/నెక్కొండ:** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరులను స్మరించుకుంటూ మడిపల్లి గ్రామంలో ప్రజాపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాకతీయ యూనివర్సిటీ మలిదశ తెలంగాణ ఉద్యమ నేత ఆంగోత్ అనూష వినోద్ లోక్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ తిరుగుబాటుకు, ప్రజా చైతన్యానికి పునాది అది పేర్కొన్నారు. బతుకమ్మ తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తుందని, దున్నేవాడిదే భూమి అనే నినాదంతో రైతాంగ పోరాటం సాగిందన్నారు. ఆకలినైనా భరిస్తాం కానీ ఆత్మ గౌరవాన్ని అమ్ముకోమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేముల అశోక్, ఉప సర్పంచ్ తేజావత్ వీరేందర్, వార్డు సభ్యులు భూక్య కిషన్, మాలోతు బిచ్చ నాయక్, తేజావత్ శిరీష, పానుగంటి వీరమ్మ, లావుడియా దేవి, ఆశా వర్కర్ తేజావత్ కవిత, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమరుల స్ఫూర్తితో అభివృద్ధికి అధిక ప్రాధాన్యత

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నాటి పోరాట అమరుల స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతోందని రాష్ట్ర బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి ఐడీఓసీ ఆవరణలో గురువారం నిర్వహించిన వేడుకల్లో బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి సిరిశెట్టి సంకీర్త్ పాల్గొన్నారు. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఎంతో ప్రత్యేకమైన, చారిత్రాత్మకమైన రోజన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడంతో ప్రజాపాలనకు మార్గం సుగమమైందన్నారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన తుర్రేబాజ్ ఖాన్, చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, కాళోజీ నారాయణరావు తదితరుల పోరాటాలు, త్యాగాలు తెలంగాణ ప్రజలకు స్ఫూర్తిదాయకమన్నారు. హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్, ఆంధ్ర మహాసభ, గ్రంథాలయ ఉద్యమం, స్వామి రామానంద తీర్థ తదితరుల కృషి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వాలకు ప్రజల సంక్షేమమే లక్ష్యమని, ప్రతి పేద కుటుంబానికి కడుపు నిండా తిండి, నాణ్యమైన విద్య, సొంత ఇల్లు అందించాల్సిన భాధ్యత ఉందని అన్నారు.జిల్లాలో 29,683



మంది రైతులకు రూ.299.35 కోట్ల రుణమాఫీ, రైతుభరోసా కింద 1,27,151 మంది రైతులకు రూ.145 కోట్ల పెట్టుబడి సాయం అందించినట్లు తెలిపారు. 21,806 మంది రైతుల నుంచి 12.58 లక్షల క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.298.21 కోట్లు వారి ఖాతాల్లో జమ చేసినట్లు వివరించారు. 1,123 వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా సాధికారతకు ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం ద్వారా ప్రాధాన్యం ఇస్తున్నామని, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో జిల్లాలో మహిళలకు రూ.120.03 కోట్ల మేర ఆదా జరిగిందన్నారు. 68,373 మంది లబ్ధిదారులకు రూ.500కే గ్యాస్ సిలిండర్ పథకం వర్తింపజేసి రూ.6.55 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. ధరణి లోపాలను సరిదిద్దేందుకు భూభారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేశామని, రీసర్వే పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, 22ఏ నిషేధిత జాబితాలోని దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించడంతో పాటు భూధార్ కార్డుల జారీకి చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాలో 1,39,682 స్మార్ట్ రేషన్ కార్డులు, 17,301 కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రతి నెలా 3.96 లక్షల మందికి 2,564 మెట్రిక్ టన్నుల ఉచిత సన్నబియ్యం సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే 28,298 కుటుంబాలకు జీరో బిల్లులు జారీ చేస్తున్నామని ఇందుకోసం రూ.50.86 కోట్ల సబ్సిడీ విడుదల చేసినట్లు తెలిపారు. తెలంగాణ రైజింగ్2047 విజన్‌తో రాష్ట్రాన్ని అ భివృద్ధిలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐ త ప్రకాష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, డిఆర్వో వసంత కుమారి, ఆర్డిఓ హరికృష్ణ, మున్సిపల్ ఛైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ ఛైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్లు, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమ చరిత్రను భావితరాలకు అందించాలి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజని నేటి తరానికి ఉద్యమ చరిత్ర అందించాలని డి.ఆర్.ఎస్ మాజీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అన్నారు.తెలంగాణ జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో వరంగల్ జిల్లా మాజీ జడ్పీ ఛైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు జాతీయ సమైక్యతా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గండ్ర జ్యోతి మాట్లాడుతూ, సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజని అన్నారు.నిజాం పాలనలో హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడానికి ప్రజలు చేసిన పోరాటాలు, త్యాగాలను స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. స్వేచ్ఛ, హక్కుల కోసం పోరాడిన అమరవీరులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. ఆనాడు పరకాల గడ్డపై జరిగిన పోరాటంలో



అమరులైన వీరుల త్యాగాలను గుర్తుచేస్తూ, పరకాల పోరాటాన్ని రెండో జలియన్ వాలాబాగ్‌గా అభివర్ణిస్తారని తెలిపారు. తెలంగాణ సాధన కోసం 1969లో జరిగిన ఉద్యమం, 2001లో కేసీఆర్ నాయకత్వంలో ప్రారంభమైన మలిదశ ఉద్యమం, తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పోరాటాన్ని, వారి స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ఏకమై రాష్ట్రాన్ని సాధించుకున్న విషయాన్నీ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కళ్లెపు రఘుపతిరావు, కటకం జనార్ధన్,సెగ్గం సిద్దు, మాడ హరీష్ రెడ్డి కౌన్సిలర్లు వేషాల రాజు, కట్ల పూర్ణం, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కుల పెత్తనంపై పోరాడిన గొప్ప సంఘ సంస్కర్త పెరియార్



**ప్రజాపక్షం/చిట్యాల :** కుల వివక్ష, అస్పృశ్యత, మూఢనమ్మకాలు, సామాజిక అసమానతలకు వ్యతిరేకంగా అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత సంఘ సంస్కర్త పెరియార్ ఈవీ రామస్వామి నాయకర్ అని అంబేద్కర్ ఫెలోషిప్ నేషనల్ అవార్డు గ్రహీత, ఏవైఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి కట్కూరి రాజు అధ్యక్షత అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెరియార్ రామస్వామి నాయకర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్లయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య మాట్లాడుతూ సమాజంలో కుల వివక్ష, అంటరానితనం, మూఢనమ్మకాలు తీవ్రంగా ఉన్నకాలంలో వాటికి వ్యతిరేకంగా సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమన్నారు. అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం కోసం పెరియార్ చేసిన కృషి మరువలేనిదని పేర్కొన్నారు. కుల, మత బేధాలకు అతీతంగా సమాజంలో సమానత్వం నెలకొల్పేందుకు పెరియార్ అనేక కార్యక్రమాలు చేపట్టారని తెలిపారు. నేటి తరం ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సామాజిక సమానత్వం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దబ్బేట అనిల్, మండల నాయకులు గురుకుంట్ల కిరణ్, గడ్డం సదానందం, ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, కొర్రి సాంబశివుడు, మటికే శివాజి, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లు పెంపు పై కెసిఆర్ శంకర్‌కు పాలాభిషేకం

**ప్రజాపక్షం/గూడూరు:**గిరిజనుల రిజర్వేషన్లును 6 శాతం నుంచి 12 శాతానికి పెంచిన సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ చిత్రపటాలకు కొబల్‌తండా గ్రామ పంచాతీలో గురువారం పాలాభిషేకం నిర్వహించారు.సర్పంచ్ బోడ కవిత భాస్కర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ నాయకులు పాల్గొన్నారు

## వివాహిత మహిళ కిడ్నాప్ కేసులో నిందితుడి అరెస్టు

**ప్రజాపక్షం/గణపురం:** వివాహిత మహిళను కిడ్నాప్ చేసిన కేసులో నిందితుడు తరాల చక్రిని గణపురం పోలీసులు అరెస్టు చేసి గురువారం కోర్టుకు తరలించారు. ఎస్ఐ బి అశోక్ కథనం ప్రకారం జయశంకర్ జిల్లా గణపురం మండల కేంద్రానికి చెందిన తరాల చక్రి అదే గ్రామానికి చెందిన వివాహిత మహిళను కిడ్నాప్ చేసి తీసుకెళ్ళినట్లు పోలీసులకు ఫిర్యాదు అందించి. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించిన అనంతరం న్యాయస్థానంలో హ జరుపరిచినట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

## పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

డిడబ్ల్యూవో మల్లేశ్వరి

**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పోషకాహారంతోనే గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని జిల్లా సంక్షేమ అధికారి డిడబ్ల్యుఓ మల్లేశ్వరి అన్నారు. గురువారం భూపాలపల్లి పట్టణం లోని శాంతినగర్ అంగన్వాడి సెంటర్ లో పోషణ మాసోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిడబ్ల్యుఓ హాజరై మాట్లాడారు. అంగన్వాడి సెంటర్ ద్వారా గర్భిణీలకు చిన్నారులకు పౌష్టికాహారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఆకుకూరలు పప్పులలో పుష్కలమైన పోషకాలు ఉంటాయని అవగాహన కల్పించారు. అనంతరం అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 20, 21 వ వార్డు కౌన్సిలర్లు రాజు నాయక్ శారద, అంగన్వాడి సూపర్వైజర్ రజిత, హనుమాన్ నగర్ 1, 2, రెడ్డి కాలనీ అంగన్వాడి కేంద్రాల టీచర్లు బండారి పుష్పలత, ఆర్ పద్మ, ఏ.ఉమాదేవి, ఆయలు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## గూడేంలను పంచాయతీలు చేసిన ఘనత కేసీఆర్‌దే

**ప్రజాపక్షం/తాడ్వాయి :** గిరిజనుల రిజర్వేషన్ 10 శాతానికి పెంచి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకన్న సందర్భంగా ములుగు జిల్లా సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దిండి మోహన్‌రావు ఆధ్వర్యంలో మండలంలోని కాటపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన బంధువు కేసీఆర్ అని ఆయన తన పదవి కాలంలో గిరిజన సంక్షేమానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారని 37వేల కోట్ల ఖర్చు, పోడు భూములకు పట్టాలు, గిరిజన రిజర్వేషన్ 10 శాతానికి పెంపు, 500 జనాభా దాటిన తండాలను , ఆదివాసీ గూడేంలను పంచాయతీలుగా మార్చడం వంటి పథకాలతో గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు, వార్డు మెంబర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సంక్షేమానికి విశ్వకర్మల సేవలు చిరస్మరణీచం

**ప్రజాపక్షం/గూడూరు :** భారతదేశ నిజమైన కార్మికుల దినోత్సవం సెప్టెంబర్ 17 న నిర్వహించే విశ్వకర్మ జయంతి రోజేనని బీజేపి జిల్లా ఉపాధ్యాక్షుడు మేరెడ్డి సురేందర్ అన్నారు.గురువారం గూడూరు మండల కేంద్రంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విశ్వకర్మ (కార్మికుల) సంఘం జెండాను ఆవిష్కరించి సంఘ సభ్యులకు జయంతి శుభాకాంక్షలు తెలిపారు.ఈసందర్భంగా మేరెడ్డి సేరేందర్ మాట్లాడుతూ సమాజ నిర్మిణంలో విశ్వకర్మలు వివిధ వృత్తి కార్మికులు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించడం ద్వారా కార్మికుల వృత్తి నైపుణ్యాన్ని వారి సేవలను గుర్తించినట్లువుతుందని తెలిపారు.ఈకార్యక్రమంలో నా యకులు విశ్వకర్మ నాయకులు సమ్మెట సుధాకర్ ఉపసర్పంచ్ సాయికుమార్ నరేష్ రమేష్ శ్రీను దేవేందర్ రాథోడ్త్ పాటు తదితరులు పాల్గోన్నారు.

## ఆఫ్ కొరివి సేవ త్రిపుర ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

**ప్రజాపక్షం/గూడూరు:**లయన్స్ క్లబ్ ఆఫ్ కొరవి సేవ త్రిపుర ఆధ్వర్యంలో అంగన్‌వాడి కేంద్రాలకు కుర్చీలను విరాళంగా అందించారు.గురువారం గూడూరు వన్ సెంటర్ జగన్ నాయకులగూడెం సెంటర్ పాత మాచర్ల అంగన్‌వాడి కేంద్రల్లోని చిన్నారుల సౌకర్యార్థం కుర్చీలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత ఎస్ సరిత కార్యదర్శి కే సులోచన కోశాధికారి జ్యోతి సభ్యులు సేమతి సుస్మిత వీరితో పాటు అంగన్‌వాడి టీచర్లు కళావతి జక్కుల మంగమ్మ పెనుక భారతి పగిడి పాల తిరుపతమ్మ తదిరులు పాల్గోన్నారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కర్చీలను అందించడం అభినందనీయమని పలువురు పేర్కోన్నారు

## మరిపెడలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/మరిపెడ:**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యలయాలలో అధికారులు ప్రజాపాలన దనోత్సవాన్ని ఘనంగా నిర్వాహించారు.జాతియజెండా ఎగురవేసి,జాతియగీతం,తెలంగాణా రాష్ట్ర గీతాలపాన చేసారు.మరిపెడ మండల పరిషత్ కార్యలయంలో ఎంపిడిఓ వేణుగోపాల్ రెడ్డి,తాసిల్ధార కార్యలయంలో తాసిల్దార్ కృష్ణవేణి,మున్సిపల్ కార్యలయంలో కమీషనర్ నరేష్ రెడ్డి లు జాతియజెండాలను అవిష్కరించారు.ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఏఈ గోపి,జూనియర్ అసిస్టెంట్ సౌజన్య,ఈసీ రమేష్,టిఏ రాజేష్.సురేష్,ఆయ కార్యలయ సిబ్బంది,తదితరులు పాల్గోన్నారు.

## కెసిఆర్ చిత్ర పటానికి క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/మరిపెడ:**గిరిజనులకు వున్న 6 శాతం రిజర్వేషన్లు 10 శాతానికి పెంచి నాలుగేళ్ళు పూర్తి అయిన సందర్భంగా గురువారం మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటి 5వ వార్డులో డోర్నకల్ మాజీ ఎమ్మెల్యె డిఎస్ రెడ్యానాయక్,జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ ఛైర్మన్ గూడిపూడి నవిన్‌రావు ల అధ్వర్యంలో మాజీ సిఎం,బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చిత్ర పటనికీ బిఆర్ఎస్ శ్రేణులు పాలభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో 5వ వార్డు కౌన్సిలర్ బోడ భాస్కర్,నాయకులు గంట్ల మహిపాల్ రెడ్డి,వస్రాం,బోడ రెడ్డి, చరణ్,యువకులు,గిరిజన మహిళలు,కార్యకర్తలు, పాల్గోన్నారు.

# పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గోమారం పాలిటెక్నిక్ విద్యార్థులు జీఓ నంబర్ 97ను రద్దుచేయాలని ఆందోళన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ప్రభుత్వం జీఓ నంబర్ 97ను రద్దు చేసే వరకు తాము నేటి నుంచి జరిగే మిడ్ పరీక్షలను బైకాట్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈ జీఓతో పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడనుందని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇప్పటికైనా ప్రభుత్వం జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని కోరారు.

# వినాయక మండపం వద్ద అన్నదానం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మండల కేంద్రమైన పాపన్నపేట లోని నీలగైని వద్ద యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపం వద్ద గురువారం నాడు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కాలనీవాసులు గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. గుమ్మడి రాజు అన్నదాన కార్యక్రమం చేపట్టగా భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# రేగోడు లో కొనసాగుతున్న ఎస్ఆర్ ప్రక్రియ



**ప్రజా పక్షం/ రేగోడు:** మండల పరిధిలో గురువారం గ్రామపంచాయతీ వద్ద ఎస్ ఆర్ ప్రకియా వేగవంతంగా చేయాలని తాసిల్దార్ దత్తు రెడ్డి అన్నారు ఓటర్ లిస్టులో పేర్లు తప్పుగా నమోదైన అభ్యర్థులు వెంటనే సరైన పత్రాలు అందియాలని వారు సూచించారు ఈ కార్యక్రమంలో గిర్దావరి భవాని ఎస్ ఆర్ బృందం పద్మ తదితరులు ఉన్నారు

# గంజాయి, పాపిస్టా పౌడర్ ధ్వంసం



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** డిప్యూటీ కమిషనర్, ప్రొహిబిషన్ ఎక్సైజ్, మెదక్ డివిజన్ ఆదేశాల మేరకు నర్సాపూర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో గురువారం డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎల్.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో మెడికీ బయోకెమికల్ లిమిటెడ్, కాగజ్ మద్దూర్ లో గంజాయి, పాపిస్టా పౌడర్ ను నిబంధనల ప్రకారం ధ్వంసం చేశారు.కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ గులాం ముస్తఫా, సీఐ జ్ఞానేశ్వర్, ఎస్సై శరత్ కుమార్, రామాయంపేట సీఐ నరేంద్రరెడ్డి పాల్గొన్నారు.

# మోదీ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో బీజేపీ మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి సన్నిధిలో ఆశీర్వాద దీపాన్ని వెలిగించి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని, దేశ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం కల్పించాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా స్వామివారి ఆశీస్సులు కోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య, ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్, కార్యదర్శి కొంతం రాజు, సీనియర్ నాయకులు దండ్యాల భిక్షపతి రెడ్డి, ఘనమని శ్రీనివాస్, ఎక్కలదేవి మధు, రమణారెడ్డి, రాజాచారి, సొనాది కరుణాకర్, శ్రీనివాస్ గౌడ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** నర్సాపూర్ పట్టణంలో శ్రీమద్విరాట్ విశ్వకర్మ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. మెదక్ ప్రధాన రహదారిలోని పెద్ద చింతకుంట శివారులో గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో విశ్వకర్మ జెండా ఆవిష్కరణతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. అనంతరం విశ్వకర్మ భగవానుడిని అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి పట్టణ పురవీధుల గుండా ఊరేగించారు. విశ్వకర్మ పురోహితుల వేద మంత్రాలతో గణపతి పూజ, పుణ్యావచనం, వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తి శ్రద్ధలతో విరాట్ విశ్వకర్మ జప యజ్ఞం నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మా రెడ్డి పాల్గొని వీరబ్రహ్మేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రతి ఏటా సెప్టెంబర్ 17న నర్సాపూర్ లో విశ్వబ్రాహ్మణులు విశ్వకర్మ జయంతి జరుపుకోవడం అభినందనీయమని, ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

# తెలంగాణ విమోచన దినోత్సవం ఘనంగా నిర్వహణ



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** కొమురవెల్లి మండల కేంద్రంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీజేపీ మండల అధ్యక్షురాలు బూర్గోజు స్వరూప ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ విమోచన కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీర యోధులకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దండ్యాల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ విమోచన కోసం పోరాడిన వీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి ధైర్యం, త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకంగా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. వీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు ఈగ కనకయ్య, జనగాం తిరుపతి, కార్యదర్శులు కొంతం రాజు, తలారి నాగరాజు, ఘనబోయిన శ్రీనివాస్, ఎక్కలదేవి మధు, పబ్బోజు రాజు, సొనాది కరుణాకర్, రమణారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, గణేష్ కుమార్, దాసరి బాబు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** మండల కేంద్రంలో గల శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో గురువారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా విశ్వకర్మ భగవానుని చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు నిర్వహించి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వకర్మ భగవానుడు సమాజ నిర్మాణానికి సృష్టి మనగడకు దైవ శిల్పి శ్రీ విశ్వకర్మ భగవానుని జయంతి జరుపుకోవడం చాలా అదృష్టం అన్నారు. విశ్వకర్మ భగవానుని గురించి వేమన యోగి చెప్పిన సత్యమైన మాటలు విశ్వకర్మ మహిమ వినగను చిత్రంబు, విశ్వకర్మ మహిమ శాశ్వితంబు, విశ్వకర్మ లేక విశ్వంబు నిలుచునా, అని ఆ మహాయోగి వేమన విశ్వకర్మ గురించి సత్యమైన వాక్యాలు ఈ ప్రపంచానికి బోధించాడు. అలాంటి దైవ శిల్పి విశ్వకర్మ భగవానుని జయంతి జరుపుకోవడం పూర్వజన్మ సుకృతమన్నారు. తెలంగాణ ఉద్యమంలో 32 మంది విశ్వకర్మలు ప్రాణత్యాగం చేశారని మొట్టమొదటి ప్రాణాలు త్యాగం చేసిన వ్యక్తి శ్రీకాంతచారి అని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో మొదటి పాత్ర విశ్వకర్మల దేనిని గుర్తు చేశారు. అలాంటి విశ్వకర్మలను ఏ ప్రభుత్వం గుర్తించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలేవీ..?



**ప్రజాపక్షం/రామాయంపేట:** రామాయంపేట మున్సిపాలిటి పరిధిలో రహదారులు కబ్జా చేస్తూ ప్రహరి కడుతున్నారని మున్సిపల్ కమీషనర్కు పిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని రామాయంపేట 5వ వార్డు కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. 18 ఫీట్ల రోడ్డులో సుమారు 10 ఫీట్ల రోడ్డు కబ్జా చేసి ఇంటికి ప్రహరి గోడ నిర్మానం చేపట్టారని ముదిరాజ్, యాదవ సంఘం సభ్యులతో పాటు 5వ వార్డు ప్రజలు సుమారు 3 నెలల క్రితం కమీషనర్కు పిర్యాదు చేశారు. గురువారం ఇదే విషయమై మున్సిపల్ కమీషనర్ను పిర్యాదుపై ప్రశ్నించిన వారిపై కమీషనర్ దురుసుగా వ్యవహరించారు. ఇందులో రాజకీయ నాయకుల జోక్యం ఉందని టైం పడుతుందని చిర్రుబుర్రులాడారు. ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండని పిర్యాదు దారులపై కమీషనర్ చిందులేశారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన కమీషనర్ వ్యవహరించిన తీరుపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ జీతం తీసుకుంటు ఆక్రమణదారులకు అండగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమీషనర్పై ఉన్నతాదికారులు స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** మండల కేంద్రమైన శివ్వంపేటలో గురువారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘ సభ్యులందరు విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వర్ణకార సంఘం అధ్యక్షులు కొండ సాయికిషన్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సృష్టికర్త దేవశిల్పి విశ్వకర్మ భగవానుడు దేవతల కోసం ఎన్నో అద్భుత నిర్మాణాలు చేశాడని గుర్తుచేశారు.

# ప్రధాని జన్మదినం సందర్భంగా అమ్మవారి ఆలయంలో పూజలు



**ప్రజాపక్షం/పాపన్నపేట :** భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదిన సందర్భంగా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏడుపాయల్లోని వన దుర్గమ్మ ఆలయంలో గురువారం నాడు బిజెపి నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల వర్ధిల్లాలని ప్రజాసేవలో ఇక ముందుకు వెళ్లాలని అమ్మవారిని కోరుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు సంతోష్ చారి వెల్లడించారు. అంతకు ముందు పాపన్నపేటలో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి సరిత, మహిళ మోర్చా కార్యదర్శి మహేశ్వరి, నాయకులు సంతోష్ గౌడ్, ఇమ్మానియేల్, లక్ష్మణ్ రావు, భాగేష్, మల్లేశం, గోపాల్, బాబు, రాజు, సాయిలు, దుర్గయ్య, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ ఇటిక్యాలలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు

**ప్రజా పక్షం/ రేగోడ్:** మండల కేంద్రంలోని అర్ ఇటిక్యాలలో గ్రామంలో గురువారం పాఠశాలలో బిజెపి గ్రామ అధ్యక్షుడు ఉప్పరి శివకుమార్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బిజెపి నాయకులు ఆంజనేయులు ఈశ్వరప్ప అంజయ్య వీరన్న ప్రశాంత్ తదితరులు ఉన్నారు ఎం తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి సందర్భంగా జెండా ఆవిష్కరణ



**ప్రజాపక్షం/రేగోడు:** మండల కేంద్రంలోని గురువారం విశ్వకర్మ జయంతి సందర్భంగా బ్రహ్మంగారి ఆలయం వద్ద విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం వారు మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో పూజారి శివకుమార్ చారి, రమేష్, అంజనేయులు, రాధాకిషన్, నర్సింలు, శివకుమార్ చారి, తదితరులు పాల్గొన్నారు .

# తడి చెత్త, పొడి వేరు చేయాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్ :** ఇండ్లలోని తడి పొడి చెత్తను వేరుచేసి ఇండ్ల ముందుకు వచ్చే చెత్త బండిలో వెయ్యాలని సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి ప్రజలకు సూచించారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో తడి పొడి చెత్తను వేరుచేసి చెత్త బండిలో వేయాలని ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి మాట్లాడుతూ అచ్చంపేట గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవీన్ ఆంజనేయులు, నర్సమ్మ, వరమ్మ, కార్యదర్శి శ్రావణి సింధుజ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జనం సమయంలో.. తస్మాత్ జాగ్రత్త



**ప్రజాపక్షం / నిజాంపేట్:** వినాయక నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా మండప నిర్వాహకులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని నిజాంపేట ఎస్సై రాజేష్ తెలిపారు. గురువారం పట్టణంలో గల మల్కా చెరువును పరిశీలించారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై సర్పంచ్ నరేందర్, పాలకవర్గానికి పలు సూచనలు చేశారు. నిమర్జన సమయంలో చిన్నపిల్లలు చెరువు లోపలికి భాగంలోకి వెళ్లకుండా, మొదటి భాగంలోనే విగ్రహాలను నిమర్జనం చెయ్యాలని సూచించారు. చెరువుకట్ట పై ఉన్న చెట్ల పొదలను తొలగించాలని, వెలుతురు ఏర్పాటు చేయాలని, గజ ఈతగాలను అందుబాటులో ఉంచాలని, సూచించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం / నిజాంపేట్ :** తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలను గురువారం నిజాంపేట మండల వ్యాప్తంగా గ్రామాలలో తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవాన్ని పురష్కరించుకుని మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రాజిరెడ్డి, గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నరేందర్,ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ విముక్తి పోరాటంలో ఆసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన ఎస్‌జీఎఫ్ క్రీడలు

**ప్రజాపక్షం/పాపన్నపేట :** ఎస్‌జీఎఫ్ పాపన్నపేట మండలస్థాయి క్రీడా పోటీలు గురువారం ఉత్సాహంగా ముగిశాయి. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు వాలీబాల్, ఖోఖో, కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచారు. విజేతలు, రన్నరప్‌లుగా నిలిచిన జట్లకు ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, నిర్వాహకులు ట్రోఫీలు అందజేశారు.

**వాలీబాల్‌లో కుర్తివాడ హవా**

అండర్17 బాలుర విభాగంలో కుర్తివాడ విజేతగా, పొడ్చన్‌పల్లి రన్నరప్‌గా నిలిచాయి. అండర్14 బాలురలో కుర్తివాడ విజేతగా, కొడ్పాక్ రన్నరప్‌గా నిలిచింది. అండర్14 బాలికలలో కుర్తివాడ విజేతగా, కోడుపాక రన్నరప్‌గా నిలిచింది. అండర్17 బాలికలలో కుర్తివాడ విజేతగా, లింగాయపల్లి రన్నరప్‌గా నిలిచింది.

**ఖోఖోలోనూ కుర్తివాడదే పైచేయి**

అండర్17 బాలుర ఖోఖోలో కుర్తివాడ విజేతగా, సి.లింగాయపల్లి రన్నరప్‌గా నిలిచాయి. అండర్14 బాలికలలో కుర్తివాడ విజేతగా, పొడ్చన్‌పల్లి రన్నరప్‌గా నిలిచింది. అండర్17 బాలికలలో కుర్తివాడ విజేతగా, సి.లింగాయపల్లి రన్నరప్‌గా నిలిచాయి. అండర్14 బాలురలో కుర్తివాడ విజేతగా, కొత్తపల్లి రన్నరప్‌గా నిలిచింది.

**కబడ్డీలో పాపన్నపేట జోరు**

అండర్17 బాలుర కబడ్డీలో పాపన్నపేట విజేతగా, పొడ్చన్‌పల్లి రన్నరప్‌గా నిలిచింది.

# విశ్వకర్మల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్రజాపక్షం/మెదక్ :** విశ్వకర్మల సంక్షేమ ప్రభుత్వమే ద్యేయమని, విశ్వకర్మ సమస్యలు సీఎం దృష్టికి తీసుకెళ్తానని, కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తామని రాష్ట్ర కార్మిక గనుల భూగర్భ శాఖ, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి తెలిపారు.ముందుగా కలెక్టరేట్ కార్యాలయంలో విశ్వకర్మ జయంతి కార్యక్రమంలో మంత్రి పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో విశ్వకర్మ చిత్రపటానికి పూల మాలలు వేశారు.అనంతరం మెదక్ పట్టణంలో నిర్వహించిన భగవాన్ విశ్వకర్మ జయంతి లో ముఖ్య అతిథిగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ,జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,ఎస్పీ డీవీ.శ్రీనివాస్ రావు, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీఓ రమాదేవి, మున్సిపల్ చైర్ పర్సన్ కానుగు రాధిక భూపతి రాజ్, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, కౌన్సిలర్ శివరామకృష్ణ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ విశాఖర్మల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. విశ్వకర్మల కోసం ఏటీసీ లలో కోర్సు ప్రారంభించేలా సిఫారసు చేస్తామన్నారు. రాజీవ్ యువ వికాసం లో విశ్వకర్మలకు అవకాశం కల్పిస్తామన్నారు. విశకర్మలు నూతన టెక్నాలజీ అందిపుచ్చుకోవాలన్నారు.

## ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బిజెపి మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో విమోచన దినోత్సవ వేడుకలు జరిపారు. అలాగే మండల పరిధిలోని అప్పాజీపల్లి గ్రామంలో సర్పంచ్ గంధాలి రవి కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాటి రజాకార్ల అరాచకాలు, ప్రజలపై జరిగిన అక్రమాలు తెలంగాణ ప్రజలు ఎదుర్కొన్న బాధలను గుర్తు చేసుకున్నారు. ఆనాటి హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ నాయకత్వంలో ఆపరేషన్ ఫోలో ద్వారా హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనమైన చారిత్రిక ఘట్టాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ హక్కులు ప్రజాస్వామ్య విలువల కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు మరువలేని అని కొనియాడారు. అనంతరం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, కాల రాములు, రమేష్, బాల్రాజ్ జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నానో, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన



**ప్రజాపక్షం/కొమురవెల్లి :** కొమురవెల్లి మండలంలోని మర్రిముస్త్యాల గ్రామంలో నానో ఎరువులు, సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, కేవీకే శాస్త్రవేత్తలు రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆత్మ కమిటీ చైర్మన్ జక్కుల తిరుపతి మాట్లాడుతూ భూసారాన్ని పరిరక్షించడంతో పాటు పంటల దిగుబడిని మెరుగుపరచేందుకు జీవామృతం, ఘనజీవామృతం వంటి సేంద్రియ ఎరువులను వినియోగించాలని రైతులకు సూచించారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో నేలలో సేంద్రియ పదార్థం పెరిగి భూసారం మెరుగుపడుతుందని తెలిపారు. ఏడీఏ పద్మ మాట్లాడుతూ నానో యూరియా, నానో జింక్ తదితర నానో ఎరువులను వ్యవసాయ శాఖ సూచించిన మోతాదులోనే వినియోగించాలని సూచించారు. ఇతర ఎరువులు, పురుగుమందులతో నానో ఎరువులను కలిపే ముందు వాటి అనుకూలతను నిర్ధారించుకోవాలని తెలిపారు. నానో ఎరువులను సాధారణ ఎరువులకు పూర్తి ప్రత్యామ్నాయంగా భావించకూడదని రైతులకు సూచించారు.

## ‘‘బైరాన్‌పల్లి చరిత్రను భావితరాలకు అందిచాలి’’

**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** తెలంగాణ అంటేనే పోరాటం. తెలంగాణ అంటేనే ఒక దిక్కారస్వరం.. చైతన్యం... ఆత్మగౌరవం, తెలంగాణ అంటేనే నేనరుగల్ల గడ్డ. అలాంటి తెలంగాణ గడ్డకు, ‘‘తెలంగాణ ఉధ్యమ కారులకు ఉధ్యమస్ఫూర్తి వీర బైరాన్‌పల్లి చరిత్ర’’ ఇలాంటి చారిత్రాత్మక బైరాన్‌పల్లి చరిత్రను భవిష్యత్ తరాలకు అందిచాలని, ఉమ్మడి మద్దూరు మండల మాజీ జడ్పిటీసి గిరి కొండల్ రెడ్డి అన్నారు. 17 సెప్టెంబర్ తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలంలోని బైరాన్‌పల్లి గ్రామంలో ధూల్మిట్ట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్ ఆద్వర్యంలో అమరుల స్థూపం వద్ద అమరులైన సమరయోధులకు పూలు సమర్పించి, నివాళులు అర్పించారు. అనంతరం అమరులు బలిదానం చేసిన బురుజు వద్ద జాతీయ జెండాను ధూల్మిట్ట మండల కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు బండి శ్రీనివాస్‌తో కలసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా గిరి కొండల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సమాజం అద్భుతంగా కృషిఫలితంగా 1948 సంవత్సరం సెప్టెంబర్ 17న సువిశాల భారతదేశంలో అంతర్భాంగా మారి రాచరిక పాలన నుండి ప్రజలచేత పాలించబడే ప్రజాస్వామ్య దశలో పరివర్తన చెందిందన్నారు. తదనంతరం పెద్ద మనష్యుల ఒప్పందంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పాటైన దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకోసం ఉద్యమం ప్రారంభమైందన్నారు.

## త్యాగాల స్ఫూర్తితో సమైక్యతను కాపాడుకుందాం

**ప్రజాపక్షం/ మెదక్ :** భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుతూ దేశ సమైక్యతను మరింత బలోపేతం చేయాలని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్‌లోని బీఆర్‌ఎస్ జిల్లా కార్యాలయం ప్రాంగణంలో గురువారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్బంగా పద్మా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ రాచరిక పాలన నుంచి తెలంగాణ ప్రజాస్వామిక వ్యవస్థలోకి అడుగుపెట్టిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రజాస్వామిక స్వేచ్ఛ కోసం ఆనాడు తెలంగాణ సమాజం సాగించిన పోరాటం, యోధుల త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని పేర్కొ



న్నారు.సమైక్యత అంటే సరిహద్దులు కలవడం మాత్రమే కాదు.. మనసులు కలవడం అని అన్నారు. ప్రజల మధ్య ఐక్యత, విభిన్న సంస్కృతుల మధ్య సామరస్యం, పరస్పర గౌరవం కొనసాగినప్పుడే దేశ సమైక్యత మరింత బలపడుతుందని చెప్పారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ చాటిన సామరస్య విలువలు, జవహర్‌లాల్ నెహ్రూ కల్పించిన విశ్వాసం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ పాదుకొల్పిన మతాతీత దేశభక్తి, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చాకచక్యంతో సంస్థానాల విలీనం జరిగి దేశం ఏకీకృతమైందని వివరించారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

**ప్రజాపక్షం/రేగోడ్:** మండల పరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్‌రేగోడు ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా గురువారం మండలంలోని పలు కార్యాలయంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో శ్రీనివాస్ తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ దత్తారెడ్డి వ్యవసాయ సహకార సంఘం వద్ద పిఏసిఎస్ చైర్మన్ రాజు యాదవ్. గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పర్వీన్ సుల్తానా జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ చోటు మియా ఉప సర్పంచ్ ధన లక్ష్మి మల్లికార్జున్ పంచాయతీ సెక్రెటరీ అరుణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పాదయాత్రకు 20 రోజులు పనులు ఎక్కడ



**ప్రజాపక్షం / నిజాంపేట్ :** నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ కమాన్ నుంచి నందగోకుల్ గ్రామం వరకు దాంబర్ రోడ్డు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు.రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్‌రెడ్డి పాదయాత్ర చేపట్టి 20 రోజులు గడుస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధ్వానంగా ఉన్న రహదారితో నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఇకనైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని రోడ్డు పనులను వెంటనే ప్రారంభించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## తండాల అభివృద్ధికి బాటలు వేసింది కేసీఆర్ ప్రభుత్వమే



**ప్రజాపక్షం / మెదక్ :** తండాల అభివృద్ధి, గిరిజనుల సంక్షేమానికి కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి అన్నారు. గురువారం సుల్తాన్‌పూర్ తండాలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించి, గిరిజన మహిళలతో కలిసి కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చడంతో పాటు రహదారులు, తాగునీరు, విద్యుత్, విద్య వంటి మౌలిక వసతులు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.

## దివ్యాంగులు ఆత్మ గౌరవంతో జీవించాలి



**ప్రజాపక్షం / మెదక్ :** దివ్యాంగులు ఆత్మగౌరవంతో జీవించాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సూచించారు.గురువారం కలెక్టర్లోని సమావేశ మందిరంలో దివ్యాంగుల సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా వికలాంగుల కు ఈ కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయం అన్నారు.మోదీ గత 25 సంవత్సరాల పేద ప్రజలకు ప్రజా సేవ చేస్తున్నారని గుర్తు చేశారు.6 నెలలుగా 461 మంది దివ్యాంగులను గుర్తించి 850 దివ్యంగా సహాయ పరికరాలను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు.దివ్యాంగులు మొన్న జరిగిన గ్లాస్ కో క్రీడల్లో ప్రపంచంలో 4 వ స్థానం సాధించి 39 పథకాలు ఇండియాకు తీసుకొచ్చారని,ఇన్ని పథకాలు ఏ క్రీడలకు కూడా ఇండియాకు రాలేదని, దివ్యాంగులు ఎవరికి

తక్కువకాని,ఆత్మవిశ్వాసంతో జీవించాలని అన్నారు.దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా, స్వయం ఆధారితంగా జీవించేందుకు అవసరమైన సహాయాన్ని అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా అడ్డంకులు లేని, సమగ్ర, సౌకర్యవంతమైన సమాజ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా ఈ శిబిరాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూసహాయ పరికరాల పంపిణీ ద్వారా దివ్యాంగుల చలనశీలత, వినికిడి సామర్థ్యం, దైనందిన కార్యకలాపాల్లో స్వయం ఆధారితత మెరుగుపడటంతో పాటు వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందన్నారు.

## తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** తెలంగాణ ప్రజా పాలన దినోత్సవాన్ని జగదేవ్‌పూర్‌లో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద అధికారులు, ఉపాధ్యాయులు జాతీయపతకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు.

## ఎర్రవల్లికి కదిలిన రెవిన్యూ అధికారుల బృందం

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** నిషేధిత భూముల సర్వేకు గజ్వేల్ ఆర్డీఒ తన బృందంతో మర్కూక్ తసశీల్దార్ కార్యాలయానికి గురువారం సాయంత్రం చేరుకున్నారు. ఎర్రవల్లిలోని సర్వే నెంబర్ 325లో 380 ఎకరాలు అసైన్డ్ భూమిని మాజీ సిఎం కెసిఆర్ ఆక్రమించారన్న ఆరోపణతో బుధవారం సిఎం రేవంత్‌రెడ్డి ఎర్రవల్లిలో 22 ఎ జాబితాలో చేర్చిన భూముల లేక్క తేల్చాలని అసెంబ్లీలో ప్రకటించిన నేపథ్యంలో రెవిన్యూ అధికారులు గురువారం మర్కూక్ తహసీల్దారు కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఆర్డీఒ సూచనతో స్థానిక తహసీల్దార్ సరిత సర్వే అధికారులు ఎర్రవల్లిలోని పాండురంగ డ్యామ్ సమీపంలోని 325 సర్వే నెంబర్‌లోని కెసిఆర్ స్వాధీనంలో ఉన్న 380 ఎకరాల అసైన్డ్ భూమిని పరిశీలించారు.

## సారూ.. ఒక్కసారి ఇటు చూడండీ

**ప్రజాపక్షం / చౌటకూరు :** జాతీయ రహదారి సుల్తాన్ పూర్ జెఎన్‌టీయూ జాతీయ రహదారి పక్కన ఇసుక కంచెలు ప్రమాదకరంగా మారింది ,రోజుకు వందల వాహనాలు ప్రయాణికులు వెళ్లుతుంటారు. ఈ విషయంపై అధికారులు జిల్లా స్థాయి అధికారులు ప్రహారీ గోడ నిర్మానం చేశారు. ప్రహారీ గోడ ప్రక్కన ఉన్న ఇసుక మరిచారు. ఈ ఇసుక కంచెలు తొలగించాలని ప్రయాణికులులు కోరుతున్నారు. స్పీడ్‌లో వాహనదారులు వస్తుంటారు ఎందుకంటే ప్రమాదకరంగా ఉన్న ఇసుక కంచెలు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## యజ్ఞోత్సవ మహోత్సవంలో వంగ రాజేశ్వర్ రెడ్డి

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీలో శ్రీశ్రీశ్రీ గాయత్రి సహిత విశ్వకర్మ దేవాలయంలో విశ్వకర్మ యజ్ఞోత్సవ మహోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వంగ రాజేశ్వర్ రెడ్డి హాజరై ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొని విశ్వకర్మ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం నిర్వాహకులు, విశ్వకర్మ సంఘం సభ్యులు వంగ రాజేశ్వర్ రెడ్డిని సన్మానించారు.

## నిమజ్జనానికి జాగ్రత్తలు తీసుకోవాలి

**ప్రజా పక్షం/రేగోడ్:** మండల కేంద్రంలో గణేష్ నిమజ్జనానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిమజ్జనానికి ముందుగానే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు నిమజ్జనం చేసేటప్పుడు చెరువుకుంటల దగ్గర చిన్న పిల్లలు చెరువుల కట్ట దగ్గరికి వెళ్లకుండా చూడాలని అన్నారు అనంతరం మండపంలను సందర్శించి వారికి తగిన జాగ్రత్తలు సూచించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు

# చరిత్రను ప్రభుత్వాలు మరుగున పడేస్తున్నాయి...



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో బైరాన్‌పల్లి అమరవీరుల త్యాగాలకు గుర్తుగా ప్రత్యేక స్మృతి చిహ్నాన్ని ఏర్పాటు చేయాలని సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు డిమాండ్ చేశారు. నిజాం నిరకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి సాధించుకున్న17 సెప్టెంబర్, తెలంగాణ విమోచన దినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, లేదంటే ఎర్రజెండా తడాఖా చూపిస్తామని బి.వి. రాఘవులు వ్యాఖ్యనించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవం కాపాడటానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీస్తూ, సిద్దిపేట జిల్లా ధూల్మిట్ట మండలం బైరాన్‌పల్లి గ్రామంలో గురువారం చేపట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరబైరాన్‌పల్లి అమరవీరుల సంస్మరణ సభలో రాఘవులు పాల్గొన్నారు. అంతకుముందు బైరాన్‌పల్లి అమరవీరుల స్థూపంతో పాటుగా బైరాన్‌పల్లి బురుజు వద్ద సిపిఎం జిల్లా నాయకులు అమరులకు నివాళులు అర్పించారు. అనంతరం బైరాన్‌పల్లి బురుజు వద్ద సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు మాట్లాడుతూ, ఒకే రోజు 136 మంది ప్రాణాలు కోల్పోయిన బైరాన్‌పల్లి చరిత్రను ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం బాధకరమన్నారు. చారిత్రక కట్టడాలకు పరాధ్యాన్యత ఇస్తున్న పాలకులు అమరవీరుల స్మారకాన్ని ఎందుకు పట్టిచుకోవడం లేదని పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి. రాఘవులు ప్రశ్నించారు. అమరవీరుల స్మారక చిహ్నం నిర్మించి, బైరాన్‌పల్లి అమరుల చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు 4500 మంది నెలకొరిగారని 10 లక్షల ఎకరాలు భూములను పేదలకు పంచి, మూడువేల గ్రామాలను నిజాం కబంద హస్తాల నుండి విముక్తి చేసి ప్రజలకు స్వేచ్ఛ వాయువులను అంధించిన ఘనత కమ్యూనిస్టు పార్టీలదేనని వారు అన్నారు.

## ఘనంగా ప్రజా పాలన దినోత్సవం....

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** హైదరాబాద్ సంస్థానాన్ని బారతదేశంలో విలీనాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా ప్రకటించి గురువారం ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో డిఆర్ఓ నాగరాజమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లా గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ దరిపల్లి చంద్రం జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాల భర్తీకి



నోటిఫికేషన్లు విడుదల చేసిందని,నిరుద్యోగులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్దిపేటలోని సుడా కార్యాలయంలో సుడా వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ ఆంజనేయులు,టిపిఓ ప్రవీణ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళాత్మకంగా రూపొందించిన ప్రతి వస్తువులో విశ్వకర్మ పాత్ర



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** కళాత్మకంగా రూపొందించిన ప్రతివస్తువులో విశ్వకర్మ పాత్ర ఉంటుందని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కొత్తకోట సీతాదయాకర్‌రెడ్డి అన్నారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కె. హైమావతి, సీపీ సాధనా రష్మీ పెరుమాళ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్మీకిరణ్ లతో కలసి ముఖ్య జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కమిషన్ చైర్పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 8 సంవత్సరాల వయస్సు వరకు పిల్లల శ్రేయస్సు మరియు విద్యను అందించడానికి కమిషన్ పని చేస్తుందని తెలిపారు. వివిధ రంగాల్లో సృజనాత్మకతను ప్రదర్శించే పిల్లలను గుర్తించి వారిని ప్రోత్సహించాలని, వాటితోపాటు అనాదరణకు గురైన పిల్లలకు వృత్తి నైపుణ్యాలను పెంపొందించేల చూడాలని తద్వారా విశ్వకర్మ నైపుణ్యం ఇంకా ముందుకు వెళ్తుందని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, విశ్వ కర్మ పరమాత్మ చేత సృష్టించబడ్డారని, శివునికి ఏ విధంగా 5 ముఖాలు కలిగి ఉన్నారో అదే విధంగా విశ్వకర్మ 5 రకాల ముఖాలతో పుట్టి కమ్మరి, కంసాలి, వడ్రంగి, శిల్పి మరియు కాంస్యలారులు 5 రకాల వృత్తులను సృష్టించారని తెలిపారు.

## ప్రమాదకరంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** జగదేవ్‌పూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పక్కన, గణేష్ ఆలయం ముందు ఉన్న ట్రాన్సఫార్మర్ ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇది రహదారికి అతి సమీపంలో ఉండటంతో పాటు దాని చుట్టు చిల్లర కొట్లు కొనసాగుతుండటంతో ఎప్పుడు ఏరూపంలో విద్యుత్ ప్రమాదం జరుగుతుందోనని గ్రామస్థులు, వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిత్యం ఈ రహదారిలో భారీ వాహనాల రాకపోకలతో రద్దీగా ఉండే ప్రాంతం కావడం అంధోళన కలిగిస్తుంది. అంతేగాకుండా దాని చుట్టు వివిధ రకాల వ్యాపారాల దుకాణాలు కొనసాగుతుండటంతో చిన్నపాటి షార్ట్ సర్క్యూట్ జరిగితే పెద్ద ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ట్రాన్స్ ఫార్మర్ వైర్లు వేలాడుతూ నేలను తాకే విధంగా ఉండటం మూలంగా ప్రామాదాలకు నిలయంగా మారింది. దాని చుట్టు గడ్డి, చెత్త నిండిపోయి ఉంది. కనీసం ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫెన్సింగ్, హెచ్చరిక బోర్డు కూడా ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిరలక్ష్యానికి నిలువుటందంగా కన్పిస్తుంది. దాని చుట్టు చిల్లర కొట్లు నిర్వహించుకోనే వ్యాపారులు కంరెంటు షాక్ వసుదేమోనాని భయంభయంగా ఉందని ఆవేదనతో తెలిపారు.

## అమరవీరుల స్ఫూర్తితో ప్రజా పోరాటాలు నిర్వహించాలి..

**ప్రజాపక్షం/బెజ్జంకి :** తెలంగాణ రైతాంగ సాయేధ పోరాట అమరవీరుల స్పూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటాలు నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకట్ రెడ్డి,మండల కార్యదర్శి బోనగిరి రూపేష్‌లు పిలుపునిచ్చారు.78వ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గురువారం మండల కేంద్రంలోని చాకలి ఐలమ్మ విగ్రహనికి పూల మాలలు వేసి నివాలర్పిచారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాకుధ పసోరాటంలో భూమి కోసం భుక్తి కోసం శ్రమ జీవుల విముక్తి కోసం ఎందరో కమ్యూనిస్టులు ప్రజలు ప్రాణత్యాగాలు చేశారని అన్నారు.వారి త్యాగాల ఫలితంగానే నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా పోరాటం విజయవంతమయిందని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి సంగెం మధు,డిహెచ్‌పిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి బోనగిరి శ్రావణ్,ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్,మండల అధ్యక్షులు అంతటి రాకేష్,ఏఐటీయూసీ నాయకులు పండుగ పర్శరాములు,తిరుపతి,సమ్మయ్య,చంద్రయ్య,మల్లేశం,ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలి

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** జాతీయ సమైక్యతకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతప్రభాకర్ అన్నారు. జాతీయ సమైక్యత దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం సంగారెడ్డిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి దేశ సమైక్యతను ,సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు బాద్యతగా వ్యవహరించాలని పిలుపు నిచ్చారు. దేశ ఐక్యత సమగ్రత కోసం ఎంతో మంది మహనీయులు,చేసిన త్యాగాలను ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్మరించుకున్నారు. బిన్నత్వంలో ఏకత్వమే భారతదేశ ప్రత్యేకత అని కుల, మత ,ప్రాంత భాషలకు అతీతంగా ప్రజలంతా ఐక్యమత్యంతో ముందుకు సాగినప్పుడే దేశం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.



## ఆరుగురు విద్యార్థుల మృతిపై మాద్రి వృథ్వీరాజ్ తీవ్ర దిగ్భ్రాంతి

**ప్రజాపక్షం / సంగారెడ్డి :** పటాన్‌చెరు నియోజకవర్గం పెద్ద కంజర్లలోని నేరేడు చెరువులో గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన విషాద ఘటనలో శీరిష్ చారిటబుల్ ట్రస్టుకు చెందిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించిందని మాద్రి వృథ్వీరాజ్ వ్యక్తం చేశారు. అ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ మాద్రి వృథ్వీరాజ్ ఆసుపత్రికి వెళ్లి మృత విద్యార్తులకు నివాళులు ఆర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ ఘటన పై మాద్రి వృథ్వీరాజ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ మృతుల కుటుంబ సభ్యులకు ఈ అపార దుఃఖాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. మృతుల ఆత్మలకు శాంతి చేకూరలని ప్రార్థించారు.



## మోడీ నాయకత్వంలో దేశానికి అంతర్జాతీయ గుర్తింపు...

**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు,గౌరవం లభించిందని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ అన్నారు. గ్రువారం ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినంను పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని వెంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం పార్టీ జిల్లా కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవం పరిష్కరించుకొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయాలు,విదేశాంగ విధానాలు దేశాన్ని ప్రపంచ వేదికపై ఒక శక్తివంతమైన దేశంగా నిలిపాయని కొనియాడారు. ప్రధాని దీర్ఘాయువుతో ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటూ పూజలు జరిపించామన్నారు. సేవ పక్షంలో భాగంగా వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిందని,రక్షణ,సాంకేతికత రంగాలలో ఇతర దేశాలపై ఆధారపడటం తగ్గించి,స్వయం సమృద్ధి సాధించే దిశగా అడుగులు పడ్డాయని కొనియాడారు. కరోనా కష్టకాలం నుండి ఇప్పటివరకు పేదలకు ఉచితంగా రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కేంద్రంలోని మోడీ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు బాసంగారి వెంకట్, కసనగొట్టు సంతోష్, తుంగ కనకయ్య, ఉమారెడ్డి, బొమ్మగాని పద్మ, గుండ్ల జనార్ధన్, వనజ, గందె సంతోష్, కొంగర పవన్, బండారం కనకరాజ్, కంది విజయ, మహేందర్, ఎర్వ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

